


నువ్వు లేవంటే నమ్మలేకపోతున్నా


RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 18-2 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 147 పేజీలు : 4 వెల : 5-00


## ప్రాజెక్టుల నాణ్యత గురించి పట్టించుకోలేదు

తొందరగా కట్టాలన్న ఆతృత తప్ప మరేమీ లేదు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వివరాలు 2లో

## అసెంబ్లీలో సాగునీటి రంగంపై చర్చ

- ఇంత అవినీతి ఎక్కడా లేదు
- వందేళ్లు నిలవాల్సిన మేడిగడ్డ బ్యారేజీ మూడేళ్లకే కుంగింది
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కాగ్, ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటాం
- మేడిగడ్డ బ్యారేజీని రూ.1,800 కోట్లతో ప్రారంభించి రూ.4,500 కోట్లకు అంచనాలు పెంచారు
- డిజైన్లు, నిర్వహణ, పర్యవేక్షణ లోపాలతోనే బ్యారేజీ కుంగిపోయింది
- అన్నారం బ్యారేజీకి బుంగ పడి భారీగా నీళ్లు లీక్ అవుతున్నాయి
- ఇలాంటి బ్యారేజీలు కట్టినవారు ప్రజలను క్షమాపణ కోరాలి
- సాగునీటి రంగంపై శాసనసభలో శ్వేతపత్రం సమర్పించిన మంత్రి

హైదరాబా **జర్నలిస్ట్ వార్త,** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి స్వాతంత్ర్య భారత చరిత్రలో మరెక్కడా జరిగి ఉండదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి దేశ సాగునీటి రంగంలో మరెక్కడా జరగకూడదని వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బ్యారేజీని రూ. 1,800 కోట్ల అంచనాతో ప్రారంభించి ఏటా రూ.వెయ్యి కోట్లు చొప్పున పెంచుతూపోయి... చివరికి రూ. 4,500 కోట్లకు చేర్చారని చెప్పారు. వందేళ్లు నిలవాల్సిన బ్యారేజీ.. అవినీతి, లోపభూయిష్టమైన డిజైన్లు, నిర్వహణ-పర్యవేక్షణ లోపాలతో మూడేళ్లకే కుంగిపోయిందని ఆరోపించారు. అధికారం అప్పజెప్తే మరమ్మతులు చేయిస్తామనే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని మండిపడ్డారు. ఉత్తమ్ శనివారం రాష్ట్ర సాగునీటి రంగంపై శాసనసభలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ), విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఇచ్చిన



నివేదికలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ సమర్పించిన ఆడిట్ నివేదికలోని ముఖ్యాంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పలువురు సభ్యులు వ్యక్తం చేసిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. సభలో ఉత్తమ్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

"మేడిగడ్డ బ్యారేజీ గత ఏడాది అక్టోబర్ 21న కుంగిపోతే డిసెంబర్ 7 వరకు కూడా నాటి సీఎం కేసీఆర్ ఒక్కమాట మాట్లాడలేదు. బ్యారేజీ నిర్మాణానికి పెద్ద మనుషులు వాళ్లే.. చీఫ్ ఇంజనీర్లు వాళ్లే.. చీఫ్ డిజైనర్లు వాళ్లే. ప్రస్తుత పరిస్థితిలో మేడిగడ్డ బ్యారేజీ నిరుపయోగమని (యూజ్‌లెస్) ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. మేడిగడ్డ తరహా డిజైన్లతోనే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కూడా నిర్మించారని.. వాటిలో కూడా నీళ్లు నింపవద్దని ఎన్డీఎస్ఏ సూచించింది. అన్నారం బ్యారేజీలో బుంగ ఏర్పడి శుక్రవారం నుంచి పెద్ద ఎత్తున నీళ్లు లీక్ అవుతున్నాయి. దీన్ని పరిశీలించేందుకు ఎన్డీఎస్ఏ నిపుణులను రమ్మని కబురు పంపాం. రెండు రోజుల్లో వస్తామన్నారు. సత్వరమే బ్యారేజీలోని నీటిని ఖాళీ చేయాలని సూచించారు. ఈ బ్యారేజీలను కట్టినవారు సిగ్గుతో తలవంచుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

## 'జీఎస్ఎల్‌వీ-ఎఫ్14' ప్రయోగం విజయవంతం..

### కక్ష్యలోకి ఇన్సాట్-3డీఎస్



శ్రీహరికోటజర్నలిస్ట్ వార్త,

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్(శ్రీహరికోట) నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 వాహక నౌక ..ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. 18.46 నిమిషాల అనంతరం 2,275 కిలోల బరువు ఈ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇన్సాట్-3డీఎస్‌ను వాతావరణ పరిశీలనలను మెరుగుపరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు. తద్వారా వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్సాట్-3డీ, ఇన్సాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేస్తుంది.

ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బందికి ఛైర్మన్ సోమనాథ్ అభినందనలు తెలిపారు. ఇన్సాట్-3డీఎస్‌తో భూ, సముద్ర వాతావరణంపై కచ్చితమైన సమాచారం అందుతుందని తెలిపారు.

## ప్రాజెక్టులపై ఏ విచారణకైనా సిద్ధం



- వైట్‌పేపర్ కాదు.. ఫాల్స్ పేపర్
- తప్పు చేస్తే చర్యలు తీసుకోండి
- కాళేశ్వరం ద్వారా ఇప్పటివరకు 20 లక్షల ఎకరాలకు మేలు
- కొత్త ఆయకట్టు 98,570
- ఎకరాలతోపాటు స్థిరీకరణ, చెరువులు కలిపి 20 లక్షల ఎకరాలపైనే ఆయకట్టు
- కేసీఆర్ చేసిన మంచి పనులు కనిపించకుండా చేస్తున్నారు
- కృష్ణా జలాల్లో వాటాగా 600 టీఎంసీలు తెచ్చుకునే అవకాశముందని వెల్లడి
- 'సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం' చర్చలో ప్రసంగం

హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త,మీరు అధికారంలో ఉన్నారు. మా హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరపండి. తప్పు చేస్తే చర్యలు తీసుకోండి. మేము తప్పు చేయలేదు. భయపడేది లేదు' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వాన్ని దోషిగా చూపించే ప్రయత్నమే తప్ప, రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రయత్నం చేయడం లేదన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద జరిగిన ఘటన ద్వారా రాజకీయంగా లబ్ధిపొందాలని చేస్తున్న యత్నాన్ని విరమించుకొని,

రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు.కేసీఆర్ హయాంలో చేసిన మంచి పనులు కనిపించకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తే అంతిమంగా ప్రజలే నష్టపోతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రం సత్యదూరమంటూ అది 'వైట్‌పేపర్ కాదు.. ఫాల్స్ పేపర్' అని ఎద్దేవా చేశారు.

## 151 కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తాం

రాప్తాడు సభ తర్వాత మరింత ఊపు..!

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అమరావతి, ఫిబ్రవరి17 జర్నలిస్ట్ వార్త, వచ్చే ఎన్నికల్లో 151 కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తాం అంటూ ధీమా వ్యక్తం చేశారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. రాప్తాడులో వైసీపీ సిద్ధం సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఆయన.. అనంతపురంలో మీడియాత మాట్లాడుతూ.. రాప్తాడు సిద్ధం సభ అనంతరం వైసీపీ ఎన్నికల ఊపు అందుకుంటుంది.. అందుకే ప్రతిష్టాత్మంగా తీసుకుని సభ విజయవంతానికి కృషి చేస్తున్నాం అన్నారు. రాబోయే ఎన్నికలకు పూర్తిగా వైసీపీ శ్రేణులు సన్నద్ధం అవుతున్నాయి. ఈ సభతో రాష్ట్రంలో మూడు సిద్ధం సభలు పూర్తి అవుతాయి.. త్వరలో పల్నాడులో మరో సభ ఉంటుందన్నారు. గత ఎన్నికల కంటే అత్యధిక స్థానాలు సాధించేందుకు ఈ సభ ఊతం ఇస్తుంది . రాష్ట్రంలో అతి పెద్ద సభగా ఈ సిద్ధం సభ నిలుస్తుందన్నారు. ఇక, 2024 ఎన్నికల్లో 151 కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తాం అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు పెద్దిరెడ్డి.దెందులూరు సభ చూస్తే కోస్తా ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం తెలుస్తుందన్నారు

## కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం

- సిట్టింగ్ జడ్జిని ఇవ్వాలని హైకోర్టును కోరినం
- కేంద్రం సీబీఐ విచారణ కోరితే మేమే వద్దన్నాం
- కేంద్రం విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవువతారు
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఫిబ్రవరి1జర్నలిస్ట్ వార్త, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి సంబంధించి అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పించింది. శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. మంత్రి తన ప్రసంగంలో మేడిగడ్డ ప్రాజెక్టుపై ఆందోళనలను ఎత్తిచూపారు. ప్రాజెక్టుల పరిస్థితిని వివరించే సంక్షిప్త వీడియోను అసెంబ్లీలో పంచుకున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో చర్చలు కొనసాగుతున్నాయని, ఎన్‌డీఎస్ఏ నివేదికను సభకు సమర్పించారని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు. ప్రాజెక్ట్ అనంతర తనిఖీలు లేకపోవడాన్ని మంత్రి ఉత్తమ్ ఎత్తి చూపారు , కాగ్ నివేదిక ఆధారంగా జవాబుదారీ చర్యలను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. అయితే ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ జడ్జిని కాళేశ్వరం విచారణకు ఇవ్వాలని హైకోర్టు ను కోరామని ఆయన వెల్లడించారు. జడ్జి లు తక్కువ ఉన్నారు అని హైకోర్టు నుంచి రిప్లై వచ్చిందని, మళ్ళీ లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. మా మ్యానిఫెస్టోలో జ్యూడిషియల్



విచారణ అని స్పష్టం చేసామని, సీబీఐ విచారణ కేంద్రం చేస్తా అంటే మేము వద్దు అన్నామని ఆయన పేర్కొన్నారు. సీబీఐ ఒకటే కాదు వాళ్ళు చేయాలనుకుంటే %జుణ, జుజ% ఉందని, వాటితో విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవువతారు అన్న అనుమానం మాకు ఉందన్నారు.

కాగ్ నివేదిక మీద కూడా విచారణ జరిపిస్తామని, గతంలో సిట్టింగ్ జడ్జి చేత పలు విచారణలు జరిగాయి, సిట్టింగ్ జడ్జి ని ఎపుడు ఇవ్వలేదు అన్న వాదనలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటే కాళేశ్వరం మీద విచారణ జరిపించే వాళ్ళు %ా%సిట్టింగ్ జడ్జి ని ఇచ్చే వాళ్ళు విచారణకు అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ నిర్వహించారు.

## దమ్ముంటే రంగా కేసు రీ ఓపెన్ చెయించు

నేను హత్య చేసినట్లు నిరూపించగలవా..?

టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



2లో

## మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్

వివరాలు 2లో



ఆదివారం
18 ఫిబ్రవరి 2024
వార్త

# మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్

## ప్రారంభించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,ఫిబ్రవరి17 మేడారంలో భక్తుల కోసం తాత్కాలిక బస్ స్టేషన్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. 55 ఎకరాల్లో బేస్ క్యాంప్‌తో కూడిన బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఒకే సారి 30 వేల మంది క్యూ లైన్లో ఉండేలా బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు అధికారులు. మేడారం వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి సుధాకర్ ప్రారంభానికి రాలేక పోయారని ఆమె వెల్లడించారు. గతంతో పోలిస్తే 20 ఎకరాలను ఎక్కువగా బస్ స్టాండ్ ను విస్తరించామని ఆమె పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని, రెండు సంవత్సరాల కొకసారి సమ్మక్క, సారక్క వన దేవతలు బయటకు వస్తారన్నారు. డబ్బులతో సంబంధం లేకుండా ప్రజలు వచ్చే పండుగ మేడారం జాతర అని ఆమె అన్నారు. వందల కిలోమీటర్లు బంగారాన్ని నెత్తిన పెట్టుకొని వస్తారని, మేడారం కు వచ్చే దారిలో పార్కింగ్, తాత్కాలిక బస్ స్టాండ్లను ఏర్పాటు చేశామన్నారు. మేడారం జాతర విజయవంతం లో టి ఎస్ ఆర్టీసీ కృషి ఎంతో ఉంటుందని, భక్తులు స్వియనియంత్రణ తో దర్శనం చేసుకోవాలనీ కోరుతున్నామన్నారు. తెలంగాణలోని ములుగు జిల్లాలో ఫిబ్రవరి 21న ప్రారంభమయ్యే ప్రసిద్ధ గిరిజన జాతర సమ్మక్క సారక్క మేడారం జాతర కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది . ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు రైళ్లు నడపనున్నట్లు కేంద్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ద్వైవార్షిక కార్యక్రమం కోసం భక్తులు మేడారం వెళ్లేందుకు ఈ ప్రత్యేక రైళ్లు దోహదపడతాయి. ప్రత్యేక రైళ్లు 07017/07018 సిర్పూర్ కాగజ్‌నగర్ %--% వరంగల్ %--% సిర్పూర్ కాగజ్‌నగర్, 07014/07015: వరంగల్ %--% సికింద్రాబాద్ %--% వరంగల్ , 07019/0720 నిజామాబాద్ %--% వరంగల్ %--% నిజామాబాద్ ఈ రైళ్లు సికింద్రాబాద్, హైదరాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాలు, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భోంగీర్, జనగాం, ఘన్‌పూర్, కామారెడ్డి, మనోహరాబాద్, మేడ్చల్, ఆలేరు తదితర ప్రాంతాలకు కనెక్టివిటీని నిర్ధారిస్తాయి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు, సంరక్షించేందుకు, గిరిజన వర్గాల సంక్షేమానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి అన్నారు. సమ్మక్క సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లతో పాటు జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు మంజూరు చేయనుంది.

# మేడారంపై నిఘా నేత్రం..
# జాతరకు ఏర్పాట్లు ఇలా..

హైదరాబాద్: రెండేళ్ల కోసారి జరిగే సమ్మక్క–సారలమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు సీఎస్ శాంతికుమారి తెలిపారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయం నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవార్ల దర్శనం కల్పించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సూచనలు, నిబంధనలు పాటిస్తూ జాతర సజావుగా జరిగేలా భక్తులు సహకరించాలని కోరారు. డీజీపీ రవిగుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులు సునీల్ శర్మ, శ్రీనివాస రాజు, సందీప్ కుమార్ సుల్తానియా, రిజ్వీ, వాణీ ప్రసాద్, నాగిరెడ్డి, రాహుల్ బొజ్జా, క్రిస్టినా, శరత్, హన్మంతరావు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. వాటి నిర్వహణకు వెయ్యి మంది కార్మికులువిద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రత్యేకసబ్‌స్టేషన్ ఏర్పాటు

ప్రత్యేక మీడియా సెంటర్, ఫొటో ప్రదర్శన ఏర్పాటు ఆహార పదార్థాలను పరీక్షించడానికి ఫుడ్ చెకింగ్ ఇన్‌స్పెక్టర్ల నియామకం

ఐదుగురు ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో భారీ అగ్ని ప్రమాదం



ఉక్కునగరం: విశాఖలో శనివారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఉక్కు కర్మాగారంలోని కోకోవెన్ విభాగంలో ఉన్న నాఫ్తలీన్ యూనిట్‌లో ప్రమాదం చోటుచేసుకుంది.వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పు రవ్వలు ఎగిసి పడి నాఫ్తలీన్ దగ్ధమైంది. భారీగా మంటలు చెలరేగి యంత్రాలు, విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. భారీగా ఆస్తినష్టం జరిగినట్టు సమాచారం. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేసేందుకు శ్రమిస్తున్నారు.

# బీజేపీతో జనసేన,
# టీడీపీ పొత్తు రాష్ట్రానికీ అరిష్టం!

అమరావతి, ఫిబ్రవరి17: టీడీపీ–జనసేన మధ్య పొత్తు కొనసాగుతుండగా.. బీజేపీతో పొత్తు వ్యవహారం తేలాల్సి ఉంది.. అయితే, బీజేపీతో జనసేన, టీడీపీ పొత్తు.. వారికే కాదు రాష్ట్రానికి కూడా అరిష్టం అంటున్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. కర్నూలులో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రాంతీయ పార్టీలు ఆలోచించుకోవాలి. మూడో సారి ఎన్డీయే అధికారంలోకి రాకుండా చూడాలన్నారు. సీఎం వైఎస్ జగన్ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. దేశంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలు నడుస్తున్నాయి.. అమరావతికి అన్ని రాజకీయపార్టీలు ఆమోదం తెలిపాయి.. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ మూడు రాజధానులు డ్రామా ఆడారు అని దుయ్యబట్టారు. ఇది చాలదన్నట్లు ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటున్నారని ఫైర్ అయ్యారు.మరోవైపు.. సీఎం వైఎస్ జగన్ పని అయిపోయింది.. పరిపాలనకు జగన్ అనర్హుడు అంటూ వ్యాఖ్యానించారు రామకృష్ణ.. కర్నూలు న్యాయ రాజధాని కోసం ఢిల్లీకి ప్రపోజల్ కూడా పంపలేదన్నారు. తెలంగాణలో కేసీఆర్ ను జనం పంపించారు.. ఏపీలో జగన్ ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతులు రోడ్డు ఎక్కకుండా.. కేంద్రం అనేక ఆంక్షలు పెట్టింది. ప్రభుత్వం దిగి వచ్చే వరకు రైతు ఉద్యమం ఆగదు అన్నారు. మోడీ రైతులకు ఇచ్చిన ఏ వాగ్దానం అమలు చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 156 లక్షల కోట్ల అప్పులు చేసింది.. పదేళ్లలో దేశాన్ని ప్రధాని అప్పుల పాలు చేశాడు అని విమర్శలు గుప్పించారు సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.

# మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు

## – దక్షిణ మధ్య రైల్వే కెలక ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 మేడారం వెళ్లే భక్తులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈనెల 21న మహాజతర జరుగనున్న నేపథ్యంలో ప్రత్యేక జన సాధారణ రైళ్లు నడపనున్నట్లు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ఐదు రోజుల పాటు, అలాగే నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య 4 రోజుల పాటు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటుగా కాగజ్ నగర్ నుంచి వరంగల్ వరకు మరో ప్రత్యేక రైలు అందుబాటులో ఉందన్నారు. రైల్వే స్టేషన్ నుంచి నేరుగా మేడారానికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతున్నందున భక్తులకు ప్రయాణం సుగమం అవుతుందని.. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని క్షేమంగా దర్శనం చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లాలని రైల్వే అధికారులు కోరారు.'నరేంద్రమోడీ ప్రభుత్వం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల విషయంలో, గిరిజన సమాజం సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందులో భాగంగానే.. సమ్మక్క–సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లు వేయడంతోపాటుగా జాతర ఏర్పాట్లకోసం రూ.3కోట్లను కేటాయించింది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక దంపతుల ఆత్మహత్య

కీసర,ఫిబ్రవరి17: మేడ్చల్ జిల్లా కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించలేక భార్యాభర్తలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. కీసర గ్రామానికి చెందిన సురేశ్ కుమార్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల అప్పుల భారం ఎక్కువ కావడంతో దంపతులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. పిల్లలను బంధువుల ఇంటికి పంపించి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఢిల్లీలో రైలు ప్రమాదం..
# గూడ్స్ రైలు 10 బోగీలు బోల్తా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: ఢిల్లీలోని రెసిడెన్షియల్ కాలనీ దగ్గర రైలు ప్రమాదం జరిగింది. ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పి బోల్తా పడింది. దీంతో 10 వ్యాగన్లు బోల్తా పడ్డాయి. ఈ ఘటనతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఏం జరిగిందోనని భయాందోళన చెందారు. మరోవైపు మరో ట్రాక్‌లో ప్రయాణికులతో ఉన్న రైలు ఆగి ఉంది. అటు వైపు బోల్తా పడకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఢిల్లీలోని సరాయ్ రోహిల్లా టెర్మినల్ రైల్వే స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అధికారులు, రైల్వే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని పరిశీలిస్తున్నారు. గూడ్స్ రైలుకు చెందిన కనీసం 10 వ్యాగన్లు పట్టాలు తప్పినట్లు పోలీసులు తెలిపారు. జకీరా ఫ్లై ఓవర్ సమీపంలో ఉదయం 11:50 గంటల ప్రాంతంలో పటేల్ నగర్–దయాబస్తీ సెక్షన్‌లో ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. ట్రాక్ లోపం వల్లే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు.

# గోవా జైల్‌నుంచి డ్రగ్స్‌దందా

హైదరాబాద్,ఫిబ్రవరి17 హైదరాబాద్ నగరంలోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో దాదాపు 8 కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ కేసులో మరో కీలక నిందితుడు సౌరవ్ ను అదుపులోకి తీసుకున్నారు. టీఎస్ న్యాబ్ పోలీసులు పుణెలో సౌరవ్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తీసుకొచ్చారు. పంజాగుట్ట పోలీసులు విచారణ తర్వాత కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తీసుకెళ్లారు. మరోవైపు స్టాన్లీని ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని కీలక సమాచారాన్ని విచారిస్తున్నారు. ఇక, వ్యాపార వీసాపై వచ్చిన స్టాన్లీ గోవాలో బట్టల వ్యాపారం చేస్తున్న టైంలో కండోలిమ్ ప్రాంతంలో ఉంటున్న డ్రగ్స్ సరఫరా చేసే నైజీరియన్లతో పరిచయం ఏర్పడింది. ఇందులో భాగంగా ఓక్రా సహా మరో ఇద్దరితో కలిసి నిందితుడు చిన్న మొత్తంలో మత్తు పదార్థాలు అమ్మకం ప్రారంబించాడు.. కాగా, రెండేళ్ల క్రితం ఓక్రా సహా మరో ఇద్దరు డ్రగ్స్ కేసులో అరెస్టై జైలుకు వెళ్లిపోగా.. దీంతో స్టాన్లీకి విదేశాల నుంచి డ్రగ్స్ వచ్చే మార్గం క్లోజ్ అయింది.అయితే, గోవా జైలు నుంచే ఓక్రా డ్రగ్స్ బిజినెస్ కొనసాగించాడు. ఇందులో ఓక్రాకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సౌరభ్ సహకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ప్రాజెక్టుల నాణ్యత
# గురించి పట్టించుకోలేదు

తొందరగా కట్టాలన్న ఆతృత తప్ప మరేమీ లేదు
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. ఇరిగేషన్ శ్వేతపత్రంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. కేసీఆర్ సభకు రావాలని, ప్రాజెక్టులను తొందరగా కట్టాలన్న ఆతృత తప్ప, వాటి నాణ్యత గురించి పట్టించుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన విషయాలను కోట్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందనే తెలంగాణ తెచ్చుకున్నామన్నారు మంత్రి పొంగులేటి. అంతేకాకుండా.. అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కాళేశ్వరం కు అన్నీ తానే అని చెప్పుకుంటున్నా కేసీఆర్.. ఇప్పుడు ప్రాజెక్టు డ్యామేజ్ పై చర్చ కు ఎందుకు రావడం లేదన్నారు మంత్రి పొంగులేటి.ఒకనాడు కేసీఆర్ కు దేవాలయం అయిన మేడిగడ్డ.. ఇప్పుడు బొందల గడ్డ ఎలా అయింది ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టును తొందర గా కట్టాలనే ఆతృత తప్ప..ప్రాజెక్టు నిర్మాణం లో క్వాలిటీ గురించి పట్టించుకోలేదని, ప్రాజెక్టు ప్రమాదం బీఆర్ఎస్ హయాం లోనే జరిగింది.. ప్రమాదం జరిగిన తర్వాత నీటి ని ఎత్తిపోసారో లెక్కలు చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయింది..మరి ఆనాడు మేడిగడ్డ దగ్గర నీటిని ఎందుకు నిల్వ చేయలేదన్నారు. కనిపిస్తున్న దృశ్యాలను కూడా బీఆర్ఎస్ అంగీకరించడం లేదన్నారు. మూడు పిల్లర్లే కాదు..మరో మూడు ప్రాజెక్టులు దొటేనన్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కొత్త ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్ కు లేదు.. సలహాలిచ్చే హక్కే ఉందన్నారు. గత సర్కార్ ప్రాజెక్టులపై దోపిడి చేసిందని ఆరోపించారు.

# పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ చేస్తా

## టీడీపీ నేత మాచాని సోమనాథ్

ఎమ్మిగనూరు,ఫిబ్రవరి17 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీ నేత మాచాని సోమనాథ్ పర్యటిస్తున్నారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ప్రజలు తనకు నీరాజనం పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ చేస్తానని అన్నారు. తమ కుటుంబం ఎప్పుడూ ప్రజాసేవలోనే ఉందని.. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎక్కడ పర్యటిస్తున్న మీరే తమ ఎమ్మెల్యే అని ప్రజలే అంటున్నారని చెప్పారు. తాను ఎమ్మెల్యే అవుతానో లేదో ప్రజలే నిర్ణయిస్తారని.. పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి చంద్రబాబుకు విజయం బహుమతిగా ఇస్తానని ఆయన తెలిపారు.

ఇది అత్త అల్లుడు మధ్య జరుగుతున్న యుద్ధం కానే కాదు.. ఇది అభివృద్ధి నిరంకుశ పాలన, మంచి చెడుకు జరుగుతున్న ధర్మ యుద్ధం అని అన్నారు. ఈ యుద్ధంలో మంచి ఎప్పుడూ గెలుస్తుందని మాచాని సోమనాథ్ పేర్కొన్నారు.గత ఐదేళ్లలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది.. సరైన రోడ్లు లేవని మాచాని సోమనాథ్ తెలిపారు. ఇంటింటికి మంచినీరు ఇప్పటికీ అందడం లేదు.. యువతకు సరైన విద్య మరియు ఉద్యోగ అవకాశాలు లేవు.. సంపద సృష్టి జరగట్లేదు అని ఆరోపించారు. అందుకని చంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాచాని సోమప్ప ఎలాగైతే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అన్ని వర్గాలకు సంపద సృష్టించారో.. అదేవిధంగా తాను కూడా కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ సంపద సృష్టించే కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో %ూ%4 సంపద సృష్టించడం అంశం మీదనే ఎక్కువగా ఫోకస్ చేస్తానని అన్నారు.ప్రజలను అభివృద్ధి విధానంలో ఎలా భాగ్యస్వామ్యం చేయాలి.. సంపదను ఎలా సృష్టించాలి అన్న లక్ష్యాలతో చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాచాని సోమప్ప అనేక కోపరేటివ్ సంఘాలను పెట్టి..

ఇక్కడ ఉత్పత్తి చేసిన వస్తువులను రాష్ట్రాలకు, విదేశాలకు ఎక్స్?పోర్ట్ చేసి ఇక్కడున్న ప్రజలకు సంపదను సృష్టించారని పేర్కొన్నారు. చంద్రబాబు కూడా అదే విధంగా హైదరాబాద్ నగరానికి దేశ విదేశాల నుంచి కంపెనీలను తెచ్చి హైదరాబాద్ ను సాఫ్ట్ వేర్ ఫార్మాసిటికల్ హబ్ గా తయారు చేశారు.. అనేక మందికి ఉద్యోగాలను సృష్టించారు, సంపదను సృష్టించారని సోమనాథ్ తెలిపారు. ఇదే విధానంతో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలని.. అలాంటి అభివృద్ధి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తాను చేపడతానన్నారు. ఇక్కడ ఉన్న వాళ్ళకి అన్ని వసతులను కల్పించి, ఉద్యోగ అవకాశాలను సృష్టించి సంపదను పెంచడానికి శాయశక్తుల ధారపోసి పని చేస్తానని చెప్పారు.

# తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం

## రవాణా శాఖలో భారీగా బదిలీలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. అయితే.. తాజాగా తెలంగాణ రవాణా శాఖలో ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధమైంది. మొదటిసారి శాఖలోని ప్రతీ అధికారి బదిలీ అయ్యేలా రవాణాశాఖ ప్రత్యేక జీవో విడుదల చేసింది. అన్ని స్థాయుల్లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్థానచలనం జరిగింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 150 మంది మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, 23 మంది రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు, ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఇదిలా ఉంటే.. నిన్న రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు కొనసాగాయి. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న 95 మంది డీఎస్పీలను బుధవారం బదిలీ చేయగా.. తాజాగా గురువారం మరో 26 మంది డీఎస్పీలను బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారం హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులను బదిలీ చేశారు. మూడేళ్లుగా ఒకేచోట పని చేస్తోన్న, సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం.

# భయంతోనే పవన్ పర్యటనకు
# అడ్డంకులు సృష్టిస్తున్నారు..!

## జనసేన పార్టీ తూర్పుగోదావరి అధ్యక్షులు కందుల దుర్గేష్

అమరావతి, ఫిబ్రవరి17 ఓటమి భయంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటనకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని ఆరోపించారు జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్.. ఇటీవల పవన్ కల్యాణ్ హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని మండిపడుతూ వస్తున్న జనసేన.. చివరకు పవన్ కల్యాణ్ పర్యటనను కూడా రద్దు చేసినట్టు ప్రకటించింది.. ఇక, ఈ పరిస్థితులపై దుర్గేష్ మాట్లాడుతూ.. పవన్ అంటే వైసీపీకి భయం పట్టుకుంది.. అందుకే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పవన్ కల్యాణ్ హెలికాప్టర్ దిగేందుకు అనుమతి ఇవ్వడం లేదని విమర్శించారు.రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన కందుల దుర్గేష్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్ అండ్ బీ అధికారులు అనుమతులు తీసుకోవాలని పవన్ కల్యాణ్ పర్యటనకు అడ్డంకులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నియంతృత్వ విధానాల వల్ల పవన్ కల్యాణ్ పర్యటన వాయిదా పడిందన్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగించేలా, ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా ఈ ప్రభుత్వం పని చేస్తోందని ఆరోపించారు. పనికిరాని సాంకేతిక కారణాల లోపాలు చూపుతూ అనుమతులు నిరాకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ పర్యటనను రద్దు చేసేందుకు సహకరిస్తున్న అధికారులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు కందులు దుర్గేష్.

# విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న హీరో గోపిచంద్

అమరావతి, ఫిబ్రవరి17: టాలీవుడ్ స్టార్ హీరో గోపీచంద్ ఇటీవల రామబాణం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.. ఆ సినిమా కథ పరంగా బాగున్నా అనుకున్న హిట్ టాక్ ను అందుకోలేక పోయింది.. దాంతో గోపి చంద్ సినిమాలకు కాస్త గ్యాప్ తీసుకొని కొత్త సినిమాతో ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు.. కన్నడ డైరెక్టర్ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న భీమా సినిమాలో నటిస్తున్నారు.. ఈ సినిమాలో ప్రియభావాని శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.. ఈ సినిమాలో హీరో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనపడబోతున్నాడు. ఇప్పటికే భీమా సినిమా నుంచి గ్లింప్స్ రిలీజ్ చేసి సినిమాపై అంచనాలను పెంచేశారు మేకర్స్.. ఇప్పటివరకు వచ్చిన అన్నీ కూడా సినిమాకు పాజిటివ్ టాక్ ను తీసుకొస్తున్నాయి.. దాదాపు షూటింగ్ పనులను పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈ మూవీ మార్చి 8న రిలీజ్ అవుతుండటంతో ప్రస్తుతం మూవీ యూనిట్ ఓ పక్కన పోస్ట్ ప్రొడక్షన్స్ చేస్తూనే మరోపక్క ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. తాజాగా హీరో గోపీచంద్, మూవీ యూనిట్ నేడు ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.. గోపీచంద్ రావడం తెలుసుకున్న అభిమానులు భారీ సంఖ్యలో గుడికి చేరుకున్నారు.. ఆయనతో ఆటోగ్రాఫ్ లు ఫోటోలు దిగారు.. అనంతరం ఆయన గుంటూరులోని %=ు=, జీజ% ఇంజనీరింగ్ కాలేజీలో స్టూడెంట్స్ని మీట్ అవ్వనున్నారని సమాచారం..

# దమ్ముంటే రంగా కేసు రీ ఓపెన్ చెయించు

నేను హత్య చేసినట్లు నిరూపించగలవా..?
టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు

అమరావతి, ఫిబ్రవరి17( విశాఖపట్నంలో అధికార, ప్రతిపక్షాల మధ్య సవాళ్ల పర్వం, మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను టార్గెట్ చేసి.. టీడీపీ, జనసేన నేతలు ఆరోపణలు చేస్తున్నారు

.. ఇక, వాటికి ధీటుగా కౌంటర్ ఎటాక్ దిగుతున్నారు ఎంపీ ఎంవీవీ.. తాజాగా, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు బహిరంగ సవాల్ విసిరారు.. దమ్ముంటే రంగా కేసు రీ ఓపెన్ చెయించి.. నేను హత్య చేసినట్లు నిరూపించగలవా..? అని నిలదీశారు. కోర్టు కొట్టేసిన కేసులో ఆరోపణలు చేసినందుకు పరువు నష్టం దావా వేస్తాను అంటూ హెచ్చరించారు. ఎంపీ ఎంవీవీ భూ భక్షకుడు.. ఓ దిక్కు మాలిన బిల్డర్ అంటూ ఫైర్ అయ్యారు.

టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబువైసీపీలో ఎమ్మెల్సీ వంశీకృష్ణని ఇబ్బంది పెట్టారు కాబట్టి మీ పార్టీ నుండి ఆయన బయటికి వచ్చేశాడని వ్యాఖ్యానించారు వెలగపూడి.. ఎంపీ ఎంవీవీ వైజాగ్ భూ కుంభకోణాల్లో వున్న వ్యక్తి.. ఆ విషయం వైసీపీ ముఖ్య నేతే చెప్పారన్నారు. లిక్కర్ వ్యాపారంలో నా మీద ఒక్క కేసు కూడా లేదు.. భూ కబ్జాలు చేసినట్టు నీ మీద బోలెడన్ని కేసులున్నాయి..

# విద్యార్థి దశ నుండే మంచి నడవడిక నేర్చుకోవాలి

**- వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్**



వర్ధన్నపేట, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే ఐనవోలు బాలుర పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా శనివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతూ విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక నేర్చుకోవాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న సంగతి మర్చిపోవద్దు అన్నారు. దేశ భవిష్యత్తు రేపటి పౌరుల చేతిలోకి వచ్చే అవకాశం ఉన్నప్పుడు ప్రతి వ్యక్తి సత్ప్రవర్తన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఎవరి జీవితానికి వారే బాధ్యులని వివరించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు సరైన విద్యను అభ్యసించి, జ్ఞానవంతులుగా సమాజంలో గుర్తించబడాలని కోరుకుంటారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల కోర్కెలు తీర్చే విధంగా ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువును అభ్యసించి తల్లిదండ్రులను సంతోష పెట్టాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉందని అన్నారు. ఈ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర చారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తులకు విస్తృత వైద్య సేవలు అందించాలి

తాడ్వాయి, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):
మేడారం హరిత హోటల్ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా ఐఏఎస్ , హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ శనివారం ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తులకు విస్తృత వైద్య సేవలు అందించాలన్నారు. రద్దీ పెరుగుతున్నా భక్తులకు వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. మహాజాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినా ఐఏఎస్ మాట్లాడుతూ జాతరలో ముఖ్యంగా ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలని ఆదేశించారు. జాతర ఫుడ్ సేఫ్టీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని తెలిపారు. జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు భక్తులకు తెలిసే విధంగా సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం లో తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో 24/7 వైద్య సేవలు అందించాలని మెడిసిన్ కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు

హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ 40 జివికే అంబులెన్సు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో నిరంతరం వైద్య సిబ్బంది ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు ఉండేలా చూడాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నా నేపథ్యంలో క్యూ లైన్ లో ఉండే భక్తులకు ఓ ఆర్ ఎస్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ అలేం అప్పయ్య , సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జగదీష్ , ఏటూరు నాగారం ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సురేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



ఐనవోలు, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు శనివారం ఐనవోలు మండలం లోని పున్నెలు క్రాస్ రోడ్ సమీపం లోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. వారి వెంట మునిగల సమ్మయ్య, జన్ను కుమారస్వామి, బుర్ర రాజశేఖర్, మరుపట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



రాయపర్తి, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 70వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బేట బాబు, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, మండల పార్టీ బీసీసెల్ అధ్యక్షులు చెవ్వ కాశీనాథం, ఎస్టీసెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, రాయపర్తి గ్రామపార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ అక్బర్, చిన్నాల ఉప్పలయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి చందు సతీష్, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి, పార్టీ ముఖ్య నాయకులు రావుల వెంకట్ రెడ్డి, సదా శ్రీనివాస్, గుడ్ల గురునాదం, మైస వెంకటేశం, డెక్క విజయ్, రాజు, రామ్ చంద్రు, గారె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన ఎస్సై సందీప్ కుమార్



రాయపర్తి, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఐత లక్ష్మణ్ సెల్ ఫోన్ ను పోగొట్టుకుని ఇటీవల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. సిఈఐఆర్ ద్వారా రికవరీ చేసిన సెల్ ఫోన్ శనివారం ఎస్సై వడ్డే సందీప్ కుమార్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ పోగొట్టుకోవడం లేదా చోరీకి గురైన వెంటనే బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే సరిపోతుందన్నారు. సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. వారి వెంట కానిస్టేబుల్ తూల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కాంపిటీషన్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థి శ్రేయాన్

**- అభినందించిన ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి**



రాయపర్తి, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థి ఎం శ్రేయాన్ వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఇన్స్పైర్ ఆన్లైన్ కాంపిటీషన్లో ఎకో ఫ్రెండ్లీ మస్కిటో కిల్లర్ అనే పరికరాన్ని ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన తమ విద్యార్థి రాష్ట్ర స్థాయి మూడో స్థానాన్ని దక్కించుకోవడం సంతోషించాల్సిన సందర్భమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా గైడ్ టీచర్ ప్రవీణ్ రెడ్డి, విద్యార్థి శ్రేయాన్ లు బహుమతి, ప్రశంస పత్రం అందుకున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థి శ్రేయాన్, గైడ్ టీచర్ జి ప్రవీణ్ రెడ్డి లను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు జి సునీత, సైన్స్ టీచర్స్ జి ప్రవీణ్, నవమణి, ఎస్.వి.బి శర్మ, రోజా రాణి, మమత, ఉమా తదితరులు ఉన్నారు.

# వాగ్దేవి కళాశాల విద్యార్థులు విదేశాల్లో గుర్తించబడుతున్నారు

**- ఎంఎస్ రీతూ శర్మ**



ఖిలా వరంగల్, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బి.టెక్ డిగ్రీ (2019–23) పూర్తి చేసిన విద్యార్థులకి స్నాతకోత్సవ కార్యక్రమం, పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ రీతూ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పట్టా పొందిన విద్యార్థులు నిరూపణ చేసారని అన్నారు. వాగ్దేవి కళాశాలలో చదివిన విద్యార్థులకి దేశ, విదేశాలలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. విశిష్ట అతిథి శకుంతల కాసరగడ్డ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య నేటి సామజిక మానవ అవసరాలకు అనుగుణంగా దేశంలో సాఫ్ట్వేర్ అభివృద్ధికి ఇంజనీరింగ్ విద్యార్థులు కృషి చేస్తున్నారని అన్నారు. వాగ్దేవి కళాశాలలో చదివిన విద్యార్థులు అనేక దేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సి.హెచ్ నరసింహా రెడ్డి, కళాశాల సెక్రెటరీ డా: దేవెందర్ రెడ్డి, డైరెక్టర్ డా: వాణి దేవి, వాహిని దేవి, ప్రిన్సిపాల్ డా: ప్రకాష్, డా: ప్రసాద్ రావు, వైస్–ప్రిన్సిపాల్ తిరుపతి రావు, డీన్ అఫ్ ప్లేసెమెంట్స్ డా: ఎస్ఎస్.వి.ఎన్ శర్మ, డీన్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ డా: శశిధర్ వివిధ విభాగాల ఆధిపతులు, కార్యక్రమ నిర్వాహకులు సంతోష్, సలీం, విజయ్ విద్యార్థులు, తల్లితండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసీఆర్ జన్మదిన వేడుకలు



సంగెం, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలు సంగెం మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ కారుడు కేసిఆర్ అన్నారు. మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి మాట్లాడుతూ నెర్రలు బారిన నేలలకు సాగునీరు అందించిన ఘనత కెసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మాజీ సర్పంచులు గుండేటి బాబు, కక్కేర్ల కుమారస్వామి, గన్ను శారద సంపత్, వాసం రజిత సాంబయ్య, ఎంపీటీసీలు మెట్టుపెల్లి మల్లయ్య, రంగరాజు నరసింహస్వామి, కట్ల సుమలత నరేష్, మండల సీనియర్ నాయకులు దోపతి సమ్మయ్య, కోడూరి సదయ్య, కడుదూరి సంపత్, కాగితాల జగన్నాథ చారి, సంగెం మాజీ ఉప సర్పంచ్ కక్కేర్ల శరత్, మండల యూత్ అద్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి, ఎస్సీసెల్ అద్యక్షులు చిర్ర రాజు కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ పోశాల ప్రవీణ్, వివిధ గ్రామాల అధ్యక్షులు ఎండీ మైనుద్దిన్, పూరం శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు న్యాల అశోక్ యాదవ్, చిర్ర సాంబరాజు, చిర్ర రాజు, చిర్ర ప్రకాష్, గుగులోతు వెంకటేష్, వర్కాల రవి, కృష్ణ ప్రసాద్, రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారంలో తాత్కాలిక బస్టాండ్ ప్రారంభం

- జాతరకు వచ్చే భక్తులకు అందుబాటులో 6 వేల బస్సులు
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం




తాడ్వాయి, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): మేడారం మహా జాతర కోసం ప్రత్యేకంగా 60 ఎకరాల స్థల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేశారు. శనివారం ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్టాండ్ ని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అన్నారు. ఈ మహా జాతరకు ఆర్టీసీ ప్రత్యేకంగా 6 వేల బస్సులు నడపడానికి సిద్దంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జాతరకు మహిళ భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతరతో పోలిస్తే ఈసారి జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు వీలుగా మేడారంలో సువిశాల బస్ స్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ 18 తేదీ నుంచి 25 వ తేదీ వరకు భక్తులకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కరిగిపోతున్న యువతరం

# విదేశీ కలలు!

(శనివారం 17-2-2-24- ఎడిటోరియల్)



మెరికా, కెనడా, బ్రిటన్ వంటి దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు, నూతన విధానాలు భారతీయ విద్యార్థులకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోధనా రుసుములతోపాటు ఇతర ఫీజులు ఇబ్బడిముబ్బడిగా పెరటంతో పాటు ..భారతీయుల పట్ల పెరుగుతున్న వివక్ష కూడా ఇందుకు కారణాలే. ముఖ్యంగా అమెరిక, కెనడాల్లో భారతీయులపై దాడులు పెరిగాయి. ఇటీవల నెలరోజుల వ్యవధిలోనే అమెరికాలో ఏడుగురు భారతీయులు దుర్మరణం పాలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, 2018 నుంచి 403 భారతీయ విద్యార్థులు విదేశాల్లో చనిపోగా.. 91 మరణాలు కెనడాలోనే సంభవించాయి. అయినప్పటికీ 2024లో 18లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్తారని అంచనా. వీరిలో అత్యధికుల గమ్యస్థానాలు కెనడా, అమెరికాలే. ఇటీవల అమెరికా టెక్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అడుగంటిపోయాయి. జీత భత్యాలు మునుపటి మాదిరిగా లేవు. డాలర్ కలలతో అమెరికాకు రావద్దని అక్కడి మన భారతీయులు సలహా ఇస్తున్నారు. అయినా సరే, అమెరికాకు వెళ్లటం ఆగడంలేదు. 2022-23లో 2,68,932 మంది భారతీయులు చదువుల కోసం అమెరికా వెళ్ళారని ఓపెన్ డోర్స్-2023 నివేదిక వెల్లడించింది. ఈ సంఖ్య అంతకుముందు సంవత్సరంకన్నా 36శాతం ఎక్కువ. అమెరికాలో సుమారు 10లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉంటే, వారిలో 25శాతం భారతీయులే. 2022 చివరి నాటికి కెనడాలోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 40శాతం ఇండియన్లు ఉండగా, వారిలో 45శాతం పంజాబీ విద్యార్థులే. అయితే, 2023లో కెనడాకు వెళ్ళే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2024లో ఈ తగ్గుదల 41శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఆర్థిక, రాజకీయ కారణాలే ఇందుకు ప్రధానంగా దారితీస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. ఖలిస్థానీ తీవ్రవాది నిజ్జర్ హత్యతో ఇండియా-కెనడా సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. భారత్ డిమాండ్‌తో చాలామంది కెనడా దౌత్య సిబ్బంది స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయారు. దాంతో కెనడాకు వెళ్ళగోరే విద్యార్థులు, ఇతరుల వీసాలను పరిశీలించి పరిష్కరించే సిబ్బంది తగ్గిపోయారు. మరోవైపు ద్రవ్యోల్బణం వల్ల కెనడాలో బోధనా రుసుములు, ప్రయాణ ఖర్చులు బాగా పెరిగాయి. ఇళ్ల అద్దెలు, నిత్యావసర సరకులు, వైద్యసేవలు ఖరీదైపోయాయి. ఉద్యోగాల కొరతా పీడిస్తోంది. కెనడాలో దాదాపు 3,48,000 ఇళ్ల కొరత ఉందని అక్కడి ప్రభుత్వమే వెల్లడించింది. కెనడాలో చదవాలనుకొనే విద్యార్థులు జీవన వ్యయం కోసం బ్యాంకు ఖాతాలో జమచేయాల్సిన ధనాన్ని కెనడా సర్కారు ఆరు లక్షల రూపాయల నుంచి రూ.12లక్షలకు పెంచింది. ఇంత డబ్బు పోసినా అక్కడి కాలేజీలు, యూనివర్సిటీల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు వాపోతున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహాన్ని సొమ్ము చేసుకోవడానికి కెనడాలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కొన్నింటిని కేవలం భారతీయుల కోసమే ప్రారంభించారంటే అతిశయోక్తి కాదు! చాలా విద్యాసంస్థలకు సరైన భవనాలు, తరగతి గదులు లేవు. దాంతో కెనడా వచ్చిన విద్యార్థులకు ఆన్‌లైన్, సినీప్లెక్స్‌లలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈమాత్రం దానికి కెనడా వెళ్ళాలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. జీవన ఖర్చుల కోసం తమ పిల్లలు రోజూ గంటల తరబడి పాక్షిక ఉద్యోగాలు, దూరాభారాలకు ప్రయాణాలు చేయాల్సి వస్తోందని... దాంతో వారికి చదువుకోవడానికి తగిన సమయం ఉండటం లేదని మథనపడుతున్నారు. ఎంతో కష్టపడి చదివినా కెనడాలో సరైన ఉద్యోగాలు దొరకడంలేదని విద్యార్థులు బాధపడుతున్నారు. కెనడాలో శాశ్వత నివాస హోదా పొందినవారు సైతం ఆ దేశాన్ని వదిలి వెళ్ళిపోతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. 1982-2017 మధ్య కెనడాకు వలస వచ్చినవారిలో 17.5శాతం దేశాన్ని విడిచి వెళ్ళిపోయారని ప్రభుత్వ సంస్థ 'స్టాటిస్టిక్స్ కెనడా' వెల్లడించింది. ఇక అమెరికా తరువాత భారతీయులను అధికంగా ఆకర్షించే దేశం బ్రిటన్‌లో కూడా పరిస్థితి విదేశీ విద్యార్థులకు ఏమాత్రం అనుకూలంగా లేదు. దాంతో యూకేకు వెళ్లటానికి భారతీయులు ప్రస్తుతం ఆసక్తి కనబర్చటం లేదు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల అడ్మిషన్స్ సర్వీస్ (యూసీఏఎస్) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. బ్రిటన్‌కు ఉన్నత చదువుల కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 0.7 శాతం పెరిగినా.. కేవలం ఇండియా, నైజీరియా నుంచి వెళ్లే విద్యార్థుల సంఖ్య మాత్రం తగ్గుముఖం పట్టిందని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. త ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి వచ్చే దరఖాస్తుల్లో 4 శాతం తగ్గుముఖం కనిపించింది.

# అక్రమనకు గురైన ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి



**- సిపిఎం నాయకులు కాడబోయిన లింగయ్య**

ఐనవోలు, ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండల పరిధిలో అక్రమనకు గురౌతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని శనివారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. అక్రమనకు గురైన భూములను గుర్తించి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. అనంతరం గుర్తించబడిన భూములలో హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అక్రమనకు గురైన ప్రభుత్వ భూములను పరిరక్షించి నిరుపేద ప్రజలను గుర్తించి భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అక్రమనకు గురైన భూములపై కొందరు అర్హత లేని వారు పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది ఉన్నారు. అక్రమంగా పొందిన పట్టాలను గుర్తించి, తక్షణమే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాపురం శివారు 324 బి 324 సి 324 ఈ సర్వే నంబర్లలో పింగిలి జగన్మోహన్ రెడ్డి అసైన్మెంట్ చేసి ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విత్తనాలు చల్లి ఆ భూమి సాగు చేశారు. ఆనాటి జిల్లా అధికారులు ఇట్టి భూమిని పేదలకు పంచుతామని హామీ ఇచ్చి మోసం చేశారని వివరించారు. ఇదే భూమిని ఆనాటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ టెక్స్ టైల్ పార్కు నిర్మిస్తామని ప్రకటించారు. ఆ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయకపోవడంతో ఆ భూమిని కొంతమంది ఆక్రమించుకొని అక్రమ పట్టాలు చేయించుకున్నారని తెలిపారు. ఈ విషయంపై హనుమకొండ జిల్లా కలెక్టర్ హనుమంతు కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నందనం గ్రామంలో శివారు వడ్డెగూడెం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. గతంలో పలుమార్లు ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఎమ్మార్వో సమ్మయ్య ఆ భూమిని తానే స్వయంగా పరిశీలించారు. అయినప్పటికీ ఆ భూమి స్థితి ఏ మాత్రం మారలేదు అన్నారు. ఇప్పటికీ అక్రమదారుల చేతుల్లోనే ఆ భూమి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు సమస్యగా మారిన ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం స్వాధీనం చేసుకోవడంలో ఎందుకు అధికారులు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. ఈ భూములే కాకుండా మండలంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఇలాగే కబ్జాకు గురయ్యాయని వినతి ద్వారా తెలిపారు. అట్టి భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజాసంఘాలను ఐక్యం చేసుకుని, రాజకీయ పార్టీలను సమీకరించి రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తహసిల్దార్ స్పందిస్తూ సమస్య ఆత్మకంగా మారిన ఆ భూమి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుండెకారి మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దర్శనాల సంపత్, సిపిఎం నాయకులు గబ్బెట రామ కుమార్, ఉప్పలయ్య, బాబురావు, ఆనందం, కుమారస్వామి, నాగరాజు, మల్లయ్య, కొమురయ్య, యాకయ్య, పోచమ్మ, సృజన, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పుంజుకుంటున్న కాంగ్రెస్..

# ముక్కోణ పోటీ తప్పదా!

అమరావతి, ఫిబ్రవరి17 మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కుమార్తె శర్మిల రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితులైనప్పటి నుంచి ఏపీ రాజకీయాల్లో అలజడి మొదలైంది. అయితే దీని ప్రభావం ప్రధాన పార్టీల ఎన్నికల అవకాశాలపై ఏ మేరకు ఉంటుందో ఇప్పుడే చెప్పలేము. కానీ శర్మిల మాత్రం వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు కేంద్రంలోని బీజేపీకి తొత్తులుగా మారాయంటూ ప్రజలకు గట్టిగా వినిపించేలా అనునిత్యం చాటిచెపుతున్నారు. బీజేపీ అంటే మండిపడుతున్న తటస్థులను శర్మిల మాటలు ఆలోచనలో పడేస్తున్నాయి. ప్రత్యేక హోదా నుంచి విభజన హామీలు, అమరావతి రాజధాని లాంటి అంశాలపై టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఆమె ఎండగడుతున్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఆలంబనగా నిలిచిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగానే చూస్తున్నారంటూ షర్మిల దుయ్యబడుతున్నారు. ఈ వర్గాలను తిరిగి కాంగ్రెస్ పార్టీకి దగ్గర చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అణగారిన బహుజన వర్గాల అభ్యున్నతి కోసం మేనిఫెస్టోలో ప్రాధాన్యమిస్తామని భరోసా ఇస్తున్నారు. ఇవన్నీ కాంగ్రెస్? బలోపేతం కావడానికి దోహదపడొచ్చనేది విశ్లేషకుల అంచనా. మరోవైపు, కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఏపీపై ప్రత్యేకంగా దృష్టిపెడుతోంది. రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు రేవంత్రెడ్డి, సిద్ద రామయ్య వంటి వారు ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఇప్పటిదాకా మోడీ, జగన్?పాలనపై విరుచుకు పడుతున్న వామపక్షాలకు ఇప్పుడు కాంగ్రెస్ కలిసింది. దీంతో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాల కూటమి ఏర్పడేందుకు అవకాశాలున్నాయి. తెలంగాణలో అధికారం కోసం పోటీ పడే స్థాయిలో కాంగ్రెస్ ఉన్నందున వామపక్షాలతో సరైన అవగాహన కుదరలేదు. ఇక్కడ అలాంటి పరిస్థితి లేనందున ఇరుపార్టీలు కలిసి పోటీ చేసేందుకు అవకాశం ఉంది. ఇక, కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పోటీ చేస్తే ఎవరి విజయావకాశాలను ప్రభావితం చేస్తాయనేది చర్చనీయాంశమైంది. షర్మిల, కాంగ్రెస్ పార్టీ ప్రభావం ప్రధానంగా వైసీపీ మీదనే ఎక్కువగా ఉంటుంది. వైసీపీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరే అవకాశమున్నట్లు



ఇటీవల ఆ పార్టీ నేత కెవిపి రామచంద్రరావు వెల్లడించారు. టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ చేరితే.. కాషాయ పార్టీకి ఓటెయ్యడానికి ఇష్టం లేని టీడీపీ, జనసేన ఓటర్లు కాంగ్రెస్, వామపక్షాల వైపు మొగ్గు చూసే చాన్స్ ఉంది. తటస్థులు కూడా కాంగ్రెస్ పట్ల ఆకర్షితులవ్వొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అప్పుడు త్రిముఖ పోరు అనివార్యమవుతుంది. కాంగ్రెస్, వామపక్షాల వల్ల ఎవరికెంత డ్యామేజ్ జరుగుతుందనే దానిపై అన్ని పక్షాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి.

## మేడారం జాతరకు కేంద్రం నిధుల కేటాయింపు




హైదరాబాద్, ఫిబ్రవరి 17 ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతరైన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటయించింది. మేడారం జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు ప్రకటించింది. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి శుక్రవారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. కాగా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మల మేడారం జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు కేటాయించింది.

జాతర నిర్వహణను చూసే వివిధ శాఖలకు ఈ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ప్రభుత్వం మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లన్నీ చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వివిధ కారణాల వల్ల జాతరకు వెళ్లలేని భక్తులు సైతం వనదేవతలకు మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ అవకాశం కల్పించింది. ఆన్ లైన్ ద్వారా సమ్మక్క, సారలమ్మలకు మొక్కు చెల్లించుకునే వెసులు బాటు కల్పించింది. ఇక, ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు మేడారం జాతర జరగనున్న విషయం తెలిసిందే. మేడారం జాతరకు ఇప్పటికే ములుగు సర్వం సిద్ధం కాగా.. జాతర ప్రారంభం కాకముందే వనదేవతలకు భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# 23 ఏళ్లుగా ప్రభుత్వాధినేతను..

## ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు: ప్రధాని మోదీ

దిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 370కుపైగా సీట్లను గెలవడమే జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యామాప్రసాద్ ముఖర్జీకి నిజమైన నివాళి అని భాజపా శ్రేణులనుద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.పేదల సంక్షేమం, దేశాభివృద్ధి, అంతర్జాతీయ వేదికపై పెరిగిన భారత ప్రాభవం తదితర అంశాల చుట్టూ లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని కేంద్రీకృతం చేయాలని పిలుపునిచ్చారు. దిల్లీలో రెండు రోజుల భాజపా (%దీజీ%) జాతీయ మండలి సమావేశాల ప్రారంభానికి ముందు నిర్వహించిన పార్టీ జాతీయ పదాధికారుల సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు."ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు అనవసరమైన, భావోద్వేగ సమస్యలను లేవనెత్తుతాయి. అయితే.. దేశాభివృద్ధి, పేదల అనుకూల విధానాలు, అంతర్జాతీయ వేదికపై భారత్ సాధించిన విజయాలు తదితర అంశాలను పార్టీ సభ్యులు ప్రచారంలో ప్రస్తావించాలి" అని ప్రధాని మోదీ చెప్పారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే వెల్లడించారు. కేంద్ర పథకాల లబ్ధిదారులతో మమేకమయ్యేందుకు ఫిబ్రవరి 25 నుంచి ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.



భాజపాకు అతిపెద్ద ముప్పు మానుంచే : కేజ్రీవాల్

గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రస్తుతం దేశ ప్రధానిగా కలిపి దాదాపు 23 ఏళ్లుగా ప్రభుత్వాధినేతగా ఉన్నానని, ఇంత సుదీర్ఘకాలంలో తనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది ఆరోపణల రహిత, వికాసంతో కూడిన కాలమని చెప్పారు. ఇదిలా ఉండగా.. జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక హక్కులను కల్పించే 'ఆర్టికల్ 370'ను ముఖర్జీ వ్యతిరేకించారు. 2019 ఆగస్టులో మోదీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే.

జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...



# ఎర్రచీరలో కళ్లు చెదిరే అందం..

సౌత్ ఇండస్ట్రీలో పాపులర్ హీరోయిన్ ఐశ్వర్య మీనన్. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉండే ముద్దుగుమ్మ.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఎర్రచీరలో మతిపోగొట్టే అందంతో మైమరపిస్తుంది. ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోస్ పై నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. మోడల్‌గా సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో నటించింది. సిద్ధార్థ్ నటించిన 'కాదలిల్ సొతప్పనువు ఎలా' తో కోలీవుడ్‌లో నటిగా రంగప్రవేశం చేసింది. సౌత్ ఇండస్ట్రీలో పాపులర్ హీరోయిన్

ఐశ్వర్య మీనన్. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉండే ముద్దుగుమ్మ.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఎర్రచీరలో మతిపోగొట్టే అందంతో మైమరపిస్తుంది. ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోస్ పై నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు.మోడల్‌గా సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో నటించింది. సిద్ధార్థ్ నటించిన 'కాదలిల్ సొతప్పనువు ఎలా' తో కోలీవుడ్‌లో నటిగా రంగప్రవేశం చేసింది. గ్లోబల్ సూపర్ స్టార్ మిర్చి శివ సరసన 'తమిళపటం' సెకండ్ పార్ట్ లో నటించి క్రేజ్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ.కేరళలోని చెందమంగళంలో 1995 మే 8న జన్మించిన ఈ బ్యూటీ.. తమిళనాడులోని ఈరోడ్ లో పెరిగింది. ఎస్ఆర్ఎమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఇంజనీరింగ్ పూర్తిచేసింది ఈ ముద్దుగుమ్మ. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది ఐశ్వర్య.తెలుగులో స్పై చిత్రంలో నటించింది టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ మూవీతోనే తెలుగు తెరకు పరిచయమైనప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం రాలేదు. దీంతో మళ్లీ కోలీవుడ్ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యింది ఐశ్వర్య.

# నువ్వు లేవంటే నమ్మలేకపోతున్నా



ఒకప్పుడు క్రేజీ హీరోయిన్ గా రాణించింది ఛార్మి. 2001లో వచ్చిన నీతోడు కావాలి తో ఛార్మి హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆ తర్వాత వరుసగా లు చేసినా అంతగా గుర్తింపు రాలేదు. 2004లో వచ్చిన శ్రీ ఆంజనేయం తో ఈ చిన్నది క్రేజ్ సొంతం చేసుకుంది. పేరుకు భక్తి చిత్రమే అయినా.. ఈ లో ఛార్మి అందాలతో రెచ్చిపోయింది. గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. చాలా ల్లో నటించా ఛార్మికి సాలిడ్ హిట్ మాత్రం పడలేదు. 2005లో జ్యోతిలక్ష్మీ అనే లో నటించింది. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ లో వేశ్య పాత్రలో నటించింది ఛార్మి. ఇక ఇప్పుడు ఈ చిన్నది నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. పూరిజగన్నాథ్ తో కలిసి ఆమె కొన్ని లను నిర్మించింది.ప్రస్తుతం పూరిజగన్నాథ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ శంకర్ ను నిర్మిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఛార్మి ఓ ఎమోషనల్ పోస్ట్ ను షేర్ చేసింది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ సెంథిల్ సతీమణి రూహి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నిన్న మధ్యాహ్నం కన్నుమూశారు. సెంథిల్ సతీమణి మరణ వార్త విని సినీ లోకం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.చాలా మంది సినీ సెలబ్రెటీలు ఆమె మృతికి సంతాపం తెలిపారు. చాలా మంది సెలబ్రెటీలకు రూహి యోగా నేర్పించారు. దాంతో ఆమెకు ఇండస్ట్రీలో చాలా మంది స్నేహితులయ్యారు. వారిలో ఛార్మి ఒకరు. ఇక ఇప్పుడు రూహి మరణ వార్త విని ఛార్మి ఎమోషనల్ అయ్యారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను షేర్ చేశారు." నీ గురించి ఇలా నేను పోస్ట్ చేస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. మై డియర్ రూహి.. నేను ఇప్పటికీ షాక్ లోనే ఉన్నాను.. నాకు మాటలు కూడా రావడం లేదు.. నీ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు కావాలని కోరుకుంటున్నాను.. మనం చివరగా కూడా ఎంతో సరదాగా, నవ్వుతూ ఎన్నో కబుర్లు చెప్పుకున్నాం..




# చై, పల్లవి కెమిస్ట్రీ సూపర్ అంటున్న ఫ్యాన్స్

అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది. తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి. అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది.తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి

. వాటన్నిటినీ చూసి ఫిదా అయిన చై, సాయిపల్లవి తమ ఓన్ రీల్‌ని వేలెంటైన్స్ డే రోజు పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో నాగచైతన్య , ఫారిన్ కంట్రీలో సాయిపల్లవి... ఉన్న చోట ఉంటూనే చేసిన ఈ రీల్ ఇప్పుడు యూత్‌ని ఫిదా చేస్తోంది.



# క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్న అల్లరోడు

క్లాసిక్ టైటిల్ వైపు కన్నేయాలంటేనే చాలా మంది హీరోలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుంటారు. కానీ అల్లరి నరేష్ మాత్రం.. అది నాదే.. నాకోసమే అప్పుడు ఆ టైటిల్ పెట్టారేమో అన్నట్లు వాడేస్తుంటారు. తాజాగా మరో క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్నారు అల్లరోడు. అన్నట్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. కామెడీ వైపు అడుగేస్తున్నారీయన. మరి నరేష్‌లో ఈ మార్పుకు కారణమేంటి..? అల్లరి నరేష్‌ను ఇలా చూడ్డం కంటే.. కామెడీ రోల్స్‌లో చూడ్డానికే ఎక్కువగా ఇష్టపడుతుంటారు ఆడియన్స్. ఆయన సీరియస్ రోల్స్ కూడా ఇరగదీస్తారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఆల్రెడీ ప్రూవ్ చేసుకున్నారు కూడా.కానీ నరేష్‌లో ఉండే నవ్వుల్ని మాత్రం మిస్ అవ్వకూడదనుకుంటున్నారు ప్రేక్షకులు. అందుకే కొన్నాళ్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. మళ్లీ కామెడీ వైపు అడుగులేస్తున్నారు.. పాత నరేష్‌ను బయటికి తెస్తున్నారు.రెండేళ్ల కింద నాందీతో సీరియస్ టర్న్ తీసుకున్న నరేష్.. తర్వాత మారేడుమిల్లి నియోజకవర్గం, ఉగ్రం లతో వచ్చారు. ఈ మధ్యే నా సామిరంగాలోనూ నవ్విస్తూనే.. ఏడిపించారు నరేష్. ప్రస్తుతం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు దర్శకత్వంలో బచ్చల మల్లిలో సీరియస్ రోల్ చేస్తున్నారు. దీని టీజర్ విడుదలైందిప్పుడు.పెళ్లి కాన్సెప్ట్‌తో ఆ ఒక్కటి అడక్కు వస్తుంది. టీజర్‌తోనే లో ఎంటర్‌టైన్మెంట్‌కు ఢోకా ఉండదని అర్థమవుతుంది.గతంలోనూ పాత టైటిల్స్ బాగా వాడుకున్నారు నరేష్. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. బంగారు బుల్లోడు, యముడికి మొగుడు, అహ నా పెళ్లంట లాంటి క్లాసిక్ టైటిల్స్‌తో లు చేసారు నరేష్.

# 19 ఏళ్లకే 'దంగల్' నటి కన్నుమూత





సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. అమీర్ ఖాన్ హిట్ సినిమా 'దంగల్'లో చిన్నారి బబితా ఫోగట్ పాత్ర పోషించిన బాల నటి సుహానీ భట్నాగర్ తాజాగా కన్ను మూశారు. ఈ వార్త సినీ పరిశ్రమలోని అందరినీ కలచివేసింది. సుహాని కేవలం 19 ఏళ్లకే ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికింది. సుహాని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, ఆ అనారోగ్యం కారణంగా సుహాని శనివారం మరణించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. దంగల్ సినిమాలో బబితా ఫోగట్ పాత్రతో సుహానీ భట్నాగర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ పరిస్థితుల్లో సుహాని మృతి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. 19 ఏళ్లకే సుహాని కన్నుమూసిందంటే అభిమానులు నమ్మలేకపోతున్నారు. ఇక అందుతున్న సమాచారం మేరకు సుహాని మరణానికి కారణం ఆమె శరీరం మొత్తం నీరు పట్టడం అని అంటున్నారు. కొంత కాలం క్రితం సుహానీకి యాక్సిడెంట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆమె కాలు ఫ్రాక్చర్ అయింది. అదే సమయంలో, చికిత్స కోసం తీసుకున్న మందులకి సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయని తెలుస్తోంది. వాటి కారణంగా ఆమె శరీరంలో నీరు పేరుకుపోవడం మొదలైంది. ఇక ఆ కారణంగా ఆమె చాలా కాలం నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అలా చికిత్స పొందుతూ ఆమె ఈరోజు మరణించింది. ఇక ఈ రోజు సుహాని అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం. సుహాని చిన్న వయసులోనే పెద్ద పేరు సంపాదించింది. అమీర్ ఖాన్ బ్లాక్ బస్టర్ చిత్రం 'దంగల్' (2016)లో బబితా ఫోగట్ పాత్రను పోషించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సినిమాలో ఆమె నటనకు ప్రశంసలు అందాయి. ఇదే కాక ఆమె అనేక టెలివిజన్ వాణిజ్య ప్రకటనలలో కూడా కనిపించింది. అయితే 'దంగల్' తర్వాత చాలా సినిమాల నుంచి ఆఫర్లు వచ్చినా నటనకు విరామం ఇవ్వాలని సుహాని నిర్ణయించుకుంది. ఆమె చదువుపై దృష్టి పెట్టాలనుకుంది. చాలా ఇంటర్వ్యూలలో, సుహాని తన చదువు పూర్తి చేసిన తర్వాత, తాను తిరిగి సినిమా పరిశ్రమకు రావాలని అనుకున్నట్లు చెప్పింది. కానీ అది తీరని కోరికగానే మిగిలిపోయింది.